పత్రికాప్రకటన                                                        కాకినాడ, 31.12.2018

జనవరి 2 నుండి 11వ తేదీ వరకూ జిల్లాలో 6వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి 6వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాల నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుండి 11వ తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా 1,069 గ్రామాలు, 356 పట్టన వార్డులలో జన్మభూమి-మావూరు కార్యక్రమాల నిర్వహణకు గ్రామ,వార్డు, మండల స్థాయిలో ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ టీములను ఏర్పాటు చేసి, షెడ్యూల్ ప్రకారం చేపట్టవలసిన థీమ్‌లు, ర్యాలీలు, సభలు, పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల మార్గదర్శకాలను తెలుగులో సమగ్రంగా తెలియజేసి ఆయా ఏర్పాట్ల కొరకు సమాయత్తం చేయాలన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో గ్రామాలు, వార్డులలో జరిగిన అభివృద్ధి, వివిధ ప్రభుత్వ పథకాలల ద్వారా ప్రయోజనాలు పొందిన లబ్దిదారుల వివరాలను గ్రామ, వార్డు సభలలో వివరించాలని, జాబితాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సందేశాలతో పాటు, రోజు వారీగా చేపట్టే థీమ్ అంశాలపై వక్తల ప్రసంగాలను, కళాజాత బృందాలతో సందేశాత్మక వినోద ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమాలతో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, అసరమైన వారికి వైద్య సేవలు నిర్వహించాలని ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా ప్రజల నుండి వివిధ అవసరాలు, సమస్యలపై అందే అర్జీలను ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో పొందు పరచాలని, అలాగే రోజు వారీ నిర్వహించిన కార్యక్రమాల సమాచారాన్ని ఫొటోలతో సహా ఎప్పటికప్పుడు జన్మభూమి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే అర్థికేతర అంశాల కొరకు అందిన అర్జీల పరిష్కారాన్ని ఆయా శాఖలు గ్రామసభలలోనే అందించాలని సూచించారారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమామాలను సమిష్టిగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జనవరి-4న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనః

అనంతరం, జనవరి 4వ తేదీన కాకినాడ, జెఎన్‌టియు గ్రౌండ్స్‌లో నిర్వహించే జన్మభూమి-మావూరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారని, ఆయన పర్యటన సందర్భంగా పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి జనవరి 4వ తేదీ ఉదయం 10-30 గం.లకు కాకినాడ చేరుకుని జెఎన్‌టియూ మైదానంలో నిర్వహించే జన్మభూమి-మావూరు బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. అదే ప్రాంగణంలో లబ్దిదారులకు ఆస్తులు, రుణాల పంపిణీతో పాటు పలు అంశాలకు శంకుస్థాపన నిర్వహిరన్నారు. ఇందులో భాగంగా జిఎంఆర్ పోర్ట్, ఓఎన్‌జిసి పైపులైన్, 400 కోట్లతో కాకినాడ స్మార్ట్ సిటీ పనులు, ఏడిబి రోడ్, ఏలేరు మోడ్రనైజేషన్ ఫేజ్-2 పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారన్నారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం తూర్పు గోదావరి జిల్లా పరిషత్ శతాబ్ది ఉత్సవాలకు హాజరై సెంటినరీ పైలాన్, ఎన్‌టిఆర్ విగ్రహం, గేట్‌వే ఆర్చ్‌లను ఆవిష్కరిస్తారని, అలాగే జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని పూర్వ జడ్‌పి చైర్మన్‌లను సత్కరించి, సావనీర్‌ను ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. 3 గం.లకు హెలికాప్టర్‌లో జగ్గంపేట బయలుదేరి ఏలేరు రిజర్వాయరు, ఎన్‌హెచ్-216 రహదార్ల ఏరియల్ వ్యూలను తిలకిస్తారని, తదుపరి రామవరంలో జరిగే సభలో పురుషోత్తపట్నం పథకం ఫేజ్-2 లిఫ్ట్ పంప్‌హౌస్‌ను, 400 కెవి సబ్ స్టేషన్‌లను ప్రారంభించి, రైతులతో ముచ్చటిస్తారన్నారు. అనంతరం తిరిగి రాజధానికి వెళతారని తెలిపారు.

ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, అడిషనల్ ఎస్‌పి శ్రీధరరావు, డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణారావు, సిపిఓ రత్నబాబు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)